# దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించే తీరుతా

**ప్రతి కాలనీ అభివృద్ధికి సహకారాలు కల్పిస్తాం**

**పనులను అసంపూర్తిగా ఉంచితే ఉపేక్షించేది లేదు**

**కడిపికొండ బ్రిడ్జి ని అధికారులతో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, వాయిస్ టుడే: ప్రజల మౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అలసత్వం వహిస్తే సాహించేది లేదని, ప్రతి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం అధికారులతో కలిసి కాజీపేట లోని కడిపికొండ బ్రిడ్జి ని ఎమ్మెల్యే పరిశీలించారు. చాలా ఏళ్ల క్రితం నిర్మాణం జరిగిన బ్రిడ్జి మరమ్మత్తులకు కావాల్సిన ప్రణాళికలను అధికారులు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. మంజూరు చేసిన పనులపై కాంట్రాక్టర్లు అలసత్వం వహించడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. కాజీపేట లో ఉన్న అన్ని డివిజన్ లపై ప్రత్యేక దృష్టి ఉంటుందని అన్నారు. రానున్న రోజుల్లో బస్తీ బాట ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు సయ్యద్ విజయ్ శ్రీ రజాలీ, మాజీ కార్పొరేటర్లు అబుబకర్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్, డివిజన్ అధ్యక్షులు అజ్గర్,నాయకులు సిరిల్ లారెన్స్, మానస మధు, పసునూరి మనోహర్, ఇప్ప శ్రీకాంత్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, బుర్ర బాబు రావు, బిలాల్, విజయ్, శ్రీను,దువ్వ రాజు అధికారులు ఆర్డీవో రమేష్ రాథోడ్ , ఎమ్మార్వో భావ్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసిపి, సిఐ



హనుమకొండ, వాయిస్ టుడే: వాయిస్ టుడే దినపత్రిక మరియు న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాస్తవాలను వెలికితీస్తూ నిబద్ధతతో పనిచేస్తున్న వాయిస్ టుడే దినపత్రికకు వారు శు భాకాంక్షలు తెలిపారు. వాయిస్ టుడే దినపత్రిక రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలు చేరాలని కోరుకుంటున్నట్టు వారు తెలిపారు.

**కార్పొరేటర్ అభినందనలు..**

వాయిస్ టుడే దినపత్రిక కు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ సోదా కిరణ్, తులసి రియల్టర్స్ చైర్మన్ కుందూరు అనిల్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. వాయిస్ టుడే దినపత్రిక నిష్పక్షపాతంగా పేదలపక్షాన ఉంటూ పేదల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు రావడంలో తన పాత్ర పోషిస్తున్న వాయిస్ టుడే దినపత్రిక కు శుభాకాంక్షలు తెలిపారు.

## వాయిస్ టుడే దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న హనుమకొండ ఏసీపీ దేవేందర్




వాయిస్ టుడే దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కాజీపేట సి.ఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై శివ కుమార్




**వాయిస్ టుడే దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తులసి రియల్ ఎస్టేట్స్ చైర్మన్ కుందూరు అనిల్ రెడ్డి, కార్పొరేటర్ సోదా కిరణ్**



## 6 నెలలు గడుస్తున్నా దక్కని న్యాయం

**ఐఎంఏ సమక్షంలో తప్పు ఒప్పుకున్న బంధన్ హాస్పటల్..!**

**ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్ట్ కోసం వేచి చూస్తున్న బాధితుడు కృష్ణ**

**జర్నలిస్టులందరం ఏకమై న్యాయ పోరాటం చేపడతాం: జిల్లా టీఎస్ జేయూ**

హనుమకొండ, వాయిస్ టుడే: బంధన్ హాస్పిటల్ బాధితుడు జర్నలిస్టు కృష్ణకు జరిగిన అన్యాయంపై త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) అఫిలియేటెడ్ టూ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్-ఇండియా(ఎన్ యూజే-ఐ) నాయకులు అన్నారు. గురువారం రోటరీ క్లబ్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎస్ జేయూ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పూర్తి స్థాయిలో జర్నలిస్టు లింగబత్తిని కృష్ణకు జరిగిన అన్యాయంపై అధికారులు విచారణ చేపట్టి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే బాధితుడు హన్మకొండ డీఎంహెచ్ఓ, తెలంగాణ స్టేట్ ఐఎంఏ, వరంగల్ ఐఎంఏ, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లలో ఫిర్యాదు చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ వృత్తిలో ఉన్న బాధితుడు కృష్ణ కే న్యాయం కోసం ఇన్ని నెలలుగా పోరాటం చేస్తుంటే స్పందించని అధికారులు, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు న్యాయబద్ధంగా వేగవంతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్- ఇండియా(ఎన్ యూజే-ఐ) నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాం చందర్,టీఎస్ జేయూ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, అవునూరి కుమారస్వామితో పాటు యూనియన్ కార్యవర్గ సభ్యులు బత్తుల సత్యం, రావుల నరేష్, లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, నాగపూరి నాగరాజు, ఎడ్ల శ్రీనాథ్, శ్రీహరి, అడుప అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## సాగు తాగు నీటిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కడియం శ్రీహరితో కలిసి లింగాల ఘనపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య సాగు, తాగు నీటి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జనగామ ఇరిగేషన్ అధికారులు, అదేవిధంగా నవాబుపేట రిజర్వాయర్ ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆలేరు, గుండాల మండలాలకు ఈ యాసంగి కాలంలో సాగునీరు అదే విధంగా త్రాగునీరుకి, ఇబ్బంది కలగకుండా ఉండాల న్నారు. భూసేకరణలో మిగిలిన పనులు గురించి,.అదేవిధంగా త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే ఎండాకాలం నాటికి ఆలేరు,గుండాల మండలాలకు సాగునీరు అందించాలన్నారు. పెండింగ్ పనులపై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి తో త్వరలోనే ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి పనులు పూర్తి చేయుటకు కావలసిన నిధులను మంజూరికే విజ్ఞప్తి చేస్తామన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్, జనవరి 16 ( వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శ్రీలక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల రెండో తేదీ నుంచి పదో తేదీ వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను దారి మళ్లించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫైరింజన్ కూడా అందుబాటులో ఉంచాలన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓ వెంకటరమణకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్, విటమిన్ సీ మాత్రలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద చేసే ఉచిత వైద్య పరీక్షల గురించి భక్తులకు తెలిసేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.

డెకరేషన్ కోసం చెట్లను తొలగించవద్దని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి సేవ చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ కలెక్టర్ కు వివరించారు.భక్తులకు రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్పేయి, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో నేడు మంత్రి పొన్నం పర్యటన

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం) జనవరి 16: నేడు శుక్ర వారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన కార్యక్రమాల వివరాలు.

ఉదయం 10:30 గంటలకు తంగళ్ళపల్లి (గ్రామం ) కోహెడ (మండలం) లో చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు చిగురుమామిడి (మండలం) లోని ఇందుర్తి , నవాబ్ పేట , కొండాపూర్ , బొమ్మనపల్లి గ్రామాల్లోని చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల వరకు సైదాపూర్ (మండలం)లోని దుద్దెనపల్లి , వెన్నంపల్లి, సోమారం గ్రామాల్లోని చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:00గంటల వరకు ఎలకతుర్తి(మండలం)లోని దామేర , గోపాలపూర్ జగన్నాధపురం గ్రామాల్లోని చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సాయంత్రం 4:30 గంటలకు భీమదేవరపల్లి (మండలం)లోని ధర్మారం గ్రామాల్లోని చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సాయంత్రం 5:00 నుండి 6:00 గంటల వరకు అక్కన్నపేట (మండలం)లోని మల్లంపల్లి, చౌటపల్లి గ్రామాల్లోని చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సాయంత్రం 6:30 గంటలకు హుస్నాబాద్ (మండలం)లోని ఉమ్మాపూర్ గ్రామాల్లోని చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సాయంత్రం 7:00 గంటలకు హుస్నాబాద్ టౌన్ లోని చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి గారి కార్యాలయం నుండి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## 25వ రోజుకు చేరిన రైతు రిలే నిరాహార దీక్ష

**మద్దతు తెలియజేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి**



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 16: నిర్మల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి మాట్లాడుతూ గత బి ఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఎకరం భూమిని గుంజుకొని క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణంగా మార్చి అన్యాయం చేసింది .ఆ భూములను తిరిగి ప్రజలకు ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఏ మాత్రం స్పందించడం లేదు. నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ జెసి కిషోర్ కుమార్ రైతును నమ్మించి ఒకసారి రిలే నిరాహార దీక్షను విరమింప చేశారు. కానీ సమస్య పరిష్కరించలేదు. ఆ తర్వాత 23 డిసెంబరు 2024 నుంచి నేటి వరకు రిలే నిరాహార దీక్ష కలెక్టర్ కార్యాలయం ముందు కొనసాగుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదు ఈ మధ్యకాలంలో కూడా నువ్వు దీక్ష విరమించి ఇంటికి పో నాలుగు రోజులలో సమస్య పరిష్కారం చేస్తాను. అధికారులను పంపిస్తాను అధికారులు రాకపోతే నేనే వస్తానని చెప్పినటువంటి జెసి కిషోర్ కుమార్ ఆ మాటలు మర్చిపోయారు. సెలవు రోజులలో సైతం కలెక్టర్ ఆఫీస్ ముందర ఇలా కూర్చుంటున్న

జాదవ్ మోతిరామ్ కుటుంబం పట్ల జిల్లా కలెక్టర్ ఏమాత్రం కనికరించడం లేదు .మాకు ఏమి తెలవదు అన్నట్టుగా వ్యవహరించడాన్నీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు .వెంటనే రైతు నుండి గుంజుకున్నా ఎకరం నర భూమిని తిరిగి ఆ రైతుకి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అని అన్నారు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది. ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఈ రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలియజేయాలని, సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



## నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటు

**- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 16 : రాష్ట్రంలో నిజాంబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నందున కేంద్ర ప్రభుత్వానికి బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, రైతులు ఇకపై ఈ బోర్డు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోర్డు ఏర్పాటులో రైతుల లో బిజెపి ఎంపీ అరవింద్. కృషి కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షుడు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు వీరేశ్, విలాస్, పోతన్న, వొడిసెల అర్జున్, అర్జున్, సాహెబ్ రావ్, శ్రవణ్, రాజేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్, తిరుమల చారి, దినేష్, విజయ్, కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రావణ్, ఎల్లయ్య, లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.గురువారం రోజు బీబీనగర్ మండలంలోని వెరిఫికేషన్ టీం లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ నిబంధన తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేద లను గుర్తించాలని, భూములు ఆదాయం వంటి వివరాలు తప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని ఆదేశించారు.రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద భూభారతి(ధరణి ) పోర్టర్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ మున్సిపాలిటీ రెవెన్యూ రికార్డులో క్రోడీకరించిన వాటితో పాటు గ్రామాల మ్యాప్ లను పరిశీలించాలన్నారు. యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షణ జరపాలన్నారు.